
శివ్వంపేట(నర్సాపూర్): గోమారం పోలింగ్ కేంద్రం క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు


అల్లాదుర్గం: చిల్వెర పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


చిలప్‌చెడ్(నర్సాపూర్): సోమక్కపేటలో ఓటు వేసేందుకు బారులు తీరిన జనం

ఓటుకు పోటెత్తారు

నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గంలో నియోజకవర్గంలో 2లక్షల 23వేల 93 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో ఒకలక్ష 9వేల 240 మంది పురుషులు, ఒకలక్ష 14వేల 346 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఏడుగురు ఇతరులు ఉన్నారు. వారి కోసం 305 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. నర్సాపూర్‌లోని 283 పోలింగ్ బూత్‌లో రాత్రి ఆరు గంటల వరకు పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో చిన్న చిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని అధికారులు తెలిపారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వాలంటీర్లుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు అవసరమైన సమాచారం అందచేసి వారి సేవలందించారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, ఏఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి పోలింగ్ బూత్‌ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేసి పరిశీలించారు. కాగా పట్టణంలోని పోలింగ్ బూత్‌ల వద్ద సీఐ షేక్‌లాల్ మధార్ బందోబస్తును చేపట్టారు.

నియోజకవర్గంలో పర్యటించిన అభ్యర్థులు

ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ సొంత గ్రామాల్లో ఓటు వేసిన అనంతరం నియోజకవర్గంలోని మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లు తిరిగి పోలింగ్ సరళిని పరిశీలించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలం వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలోని చిట్కుల్, గంగారం గ్రామాల్లో సాంకేతిక సమస్యలు రావడంతో ఐటీ సిబ్బంది సకాలంలో ఆయా పోలింగ్‌కేంద్రాలకు వచ్చి సమస్య పరిష్కరించారు.

చిట్కుల్‌లో సఖి పోలింగ్‌కేంద్రం ఏర్పాటు

మండల పరిధిలోని చిట్కుల్‌లో సఖి పోలింగ్ కేంద్రం, సోమక్కపేట్‌లో మోడల్ పోలింగ్ కేంద్రాలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. సఖి పోలింగ్ కేంద్రంలో మహిళలు, మహిళా ఓటర్లకు బొట్టు పెట్టి కేంద్రానికి ఆహ్వానించారు. ఆ కేంద్రంలో కేవలం మహిళా సిబ్బందినే ఏర్పాటు చేశారు.

నిజాంపేట మండలంలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని 105 పోలింగ్ బూత్‌ల్లో ఉదయం ప్రారంభమైన కాసేపటికి ఈవీఎం మొరాయించడంతో మరొక ఈవీఎం పెట్టి సరి చేసి ఓటింగ్ ప్రారంభించారు. ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉత్సాహంగా యువ ఓటర్లు...

నిజాంపేటలో మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ఓటుతో రాజకీయాల్లో మార్పును తీసుకరావచ్చని తెలిపారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో మొదటిసారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు యువ ఓటర్లు ఉత్సాహంగా ముందుకు వచ్చారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని అందంగా అలంకరించారు. శివ్వంపేట, పిల్లుట్లలోని ఈబీఎంలు కొద్దిసేపు పని చేయకపోవడంతో సిబ్బంది సరి చేశారు. 5 వరకు 78.87 శాతం పోలింగ్ శాతం నమోదైంది. ప్రభుత్వ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు వలంట్రీలుగా విధులు నిర్వర్తించారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలో 21 గ్రాముల్లో 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల సరళిని జిల్లా ఎన్నికల అబ్జర్వర్, పోలీస్‌లు పరిశీలించారు.


శివ్వంపేట(నర్సాపూర్): దంతన్‌పల్లిలో ఓటు వేసిన యువ ఓటర్లు


రామాయంపేటలో కొత్తగా ఓటు వేసిన యువత


నిజాంపేట(మెదక్): రజాక్‌పల్లిలో క్యూలైన్‌లో నిలబడిన ప్రజలు


నిజాంపేటలో వృద్ధుడిని వీల్ చైర్‌లో తీసుకుపోతున్న సిబ్బంది


మనోహరాబాద్(తూప్రాన్): వలంటీర్లుగా విద్యార్థులు


రేగోడ్: పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న అందోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్


కొల్చారం(నర్సాపూర్): అప్పాజీపల్లిలో..


కాడిపల్లిలో ఓటు వేసిన కొత్త ఓటర్లు


టేక్మాల్ (మెదక్): బోడ్మట్పల్లిలో


మనోహరాబాద్‌లో ఓటు వినియోగించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత దంపతులు


మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో ఓటు వేసిన కొత్త ఓటర్లు

క్లుప్తంగా

పోలీసుల ఓవరాక్షన్


రోడ్డుపై బైఠాయించిన అందోల్ ఇండిపెండెంట్ అభ్యర్థి అమోస్

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్ పోలింగ్ కేంద్రం వద్ద అందోల్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి అమోస్‌పై గురువారం పోలీసులు ఓవరాక్షన్ చేశారు. తనపై దురుసుగా ప్రవర్తించారని ఇండిపెండెంట్ అభ్యర్థి అక్కడే బైటాయించి నిరసన తెలిపారు.

జర్నలిస్టులపై కూడా..

మండల కేంద్రం రేగోడ్‌లోని పోలింగ్ బూత్ వద్ద జర్నలిస్టులపై కూడా పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. 13, 14వ బూత్‌లో ఈవీఎం మొరాయించిన విషయం తెలుసుకొని కవరేజీ కోసం జర్నలిస్టులు ఎన్నికల అధికారుల వద్దకు వెళ్తుండగా, విధుల నిర్వహణ కోసం వచ్చిన పోలీసులు వారిని అనుమతించలేదు.

పొలింగ్‌బూత్‌లో మొబైల్‌తో ఆడిన పిల్లలు


రహీంగూడతండాలో ఓ పొలింగ్‌బూత్‌లో మొబైల్‌తో ఆడుతున్న పిల్లలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని రహీంగూడ తండాలోని ఓ పొలింగ్‌బూత్‌లో గురువారం ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఇద్దరు పిల్లలు మొబైల్ ఫోన్‌లో గేమ్ ఆడుకుంటున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. వివరాల్లోకి వెళితే శాసనసభ ఎన్నికల కోసం ఎన్నికల కమిషనర్, కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ బూతులోకి మొబైల్ తీసుకెళ్లడం నిషేధించారు. కాగా రహీంగూడ తండాలో మాత్రం ఓటింగ్ జరుగుతున్న పోలింగ్ బూత్‌లో పిల్లలు మొబైల్‌తో ఆడుకుంటున్న అక్కడ ఉన్న సిబ్బంది పట్టించుకోలేదు.

ఈవీఎంల మొరాయింపు


రామాయంపేటలోని హరిజనవాడ పోలింగ్ కేంద్రం వద్ద..


రామాయంపేటలోని పోలింగ్ బూత్‌వద్ద బందోబస్తులో పోలీసులు

రామాయంపేట(మెదక్): పట్టణంలో గురువారం ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, కొద్దిసేపటి తర్వాత రామాయంపేట బాలుర ఉన్నత పాఠశాల, అక్కన్నపేట, దామరచెరువు గ్రామాల్లోని పోలింగ్ బూతుల్లో ఈవీఎంలు మొరాయించాయి. దీనితో అధికారులు వాటి స్థానంలో అదనపు ఈవీఎంలు ఏర్పాటు చేసి పోలింగ్ ను ప్రారంభించారు.

నార్సింగి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పెద్ద సంఖ్యలో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ సబిత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని సంకాపూర్‌లో గురువారం రాత్రి రెండు పార్టీల కార్యకర్తలు గొడవపడి కొట్టుకున్నారు.దీంతో టీఆర్‌ఎస్ నాయకుడు నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో 29 జీపీల్లో 40 పోలింగ్ కేంద్రాలలో 30,372 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 26972 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇందులో 13269 మంది మహిళలు, 13703 మంది పురుషులున్నారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని పొలింగ్ బూత్‌ను మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు, బీజేపీ అభ్యర్థి విజయ్‌కుమార్ సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

టేక్మాల్ (మెదక్): మండల కేంద్రంతో పాటు షాబాద్ తండా, వేల్పుగొండ, బోడ్మట్పల్లి, కుసంగి గ్రామాల్లో ఈవీఎంలు సరిగ్గా పనిచేయకపోవడంతో ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు మండల కేంద్రమైన టేక్మాల్‌తో పాటు పలు గ్రామాలను కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజనర్సింహ, బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ వేర్వేరు సమయాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలో గురువారం శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రాజయ్య చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రం రేగోడ్, టి.లింగంపల్లి పోలింగ్ కేంద్రాలను అందోల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ సందర్శించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇండిపెండెంట్ అభ్యర్థులు కృష్ణ, అమోస్‌లు కూడా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. కాగా అందోల్ ఇండిపెండెంట్ అభ్యర్థి కృష్ణ తన స్వగ్రామం మర్పల్లిలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటుహక్కును వినియోగించుకున్నారు. అధికారులు కౌడిపల్లిలో మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయగా వెల్మకన్నలో మహిళా మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు.


మనోహరాబాద్‌లో వీల్ చైర్‌లో ఓటరును తరలిస్తున్న సిబ్బంది


చిన్నశంకరంపేట మోడల్ పోలింగ్ కేంద్రంలో ..


చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్‌లో సఖి పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది


పెద్దశంకరంపేట మండలం మాడ్చెట్‌పల్లిలో ..


తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మొదటి సారి ఓటు వేసిన ఐఐటీ విద్యార్థి ఆశీష్


కోహాపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి

పాపన్నపేటలో చెదురు మదురు ఘటనలు

మొరాయించిన ఈవీఎంలు, జనాలను చెదరగొట్టిన పోలీసులు


పాపన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఓటింగ్‌కు బారులు తీరిన ఓటర్లు

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలంలో మొత్తం 41,429 ఓట్లు ఉండగా, ఇందులో 34,869 ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 16,463 మహిళలు 18,406 మంది ఓటు వేశారు. మిన్‌పూర్, ఎల్లాపూర్‌లో ఈవీఎంలు మొరాయించాయి. కొత్తపల్లి పోలింగ్ కేంద్రం వద్ద గుమిగూడిన జనాలను పోలీసులు లాఠీలతో చెదరగొట్టగా కొంత మందికి గాయాలయ్యాయి. యూసుఫ్‌పేటలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, కొత్తపల్లిలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణీత, మల్లంపేటలో ఎంపీపీ దంపతులు చందనా ప్రశాంత్‌రెడ్డి, ఆర్కెలలో జెడ్పీటీసీ షర్మిల ఓటు వేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తూప్రాన్: ఓటు వేయడానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందిన సంఘటన తూప్రాన్ టోల్‌ప్లాజా సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మండలం చల్మేడ గ్రామానికి చెందిన భార్య, భర్తలు బాజా గణేశ్, భార్య లావణ్యలో మేడ్చల్ నుంచి చల్మేడ గ్రామానికి వెళ్తున్న క్రమంలో టోల్‌ప్లాజా సమీపంలో 44వ జాతీయ రహదారిపై వెనకాల నుంచి లారీ ఢీకొంది. ఈ సంఘటనలో భార్య అక్కడిక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వెల్లువెత్తిన చైతన్యం


తూప్రాన్: ఇస్లాంపూర్‌లో..


కోహాపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని 27 గ్రామ పంచాయితీల పరిధిలో 41 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 30,084 మంది ఓటర్లకు 25,890 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. పెద్దశంకరంపేటతో పాటు ఆయా గ్రామాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఓటర్లు తమ గ్రామాల్లో ఓటు వేశారు. నూతన ఓటు హక్కు పొందిన యువతీయువకులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. మండలంలో పోలింగ్ కేంద్రాలను బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి సందర్శించారు. మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో గంట పాటు ఈవీఎం మొరాయించింది. అధికారులు మరో ఈవీఎంను ఏర్పాటు చేశారు. దీంతో పాటు బద్దారం గ్రామంలో సాయంత్రం 6 వరకు ఓటర్లు బారులు తీరి, ఓటు హక్కును వినియోగించుకున్నారు.